## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 24 | volume: 1 , Issue:24 | గురువారం 21 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు:



న్యూఢిల్లీ: ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త బిల్లు తీసుకొస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ-షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు. నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది. కోర్టు తీర్పు వచ్చాకే ఓ వ్యక్తి నేరగాడిగా నిర్ధరణ అవుతుంది. అప్పటివరకు వారు నిందితులు మాత్రమే. కేవలం ఆరోపణల ఆధారంగానే మీరు ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించలేరు. కేంద్ర ఏజెన్సీలతో మోదీ-షా అరెస్టు చేయించినా వారు నేరస్థులు కాబోరు" అని పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన లోక్‌సభ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్‌లో స్పందిస్తూ ఈ బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను బైపాస్ చేసుకొని వెళుతోందన్నారు. "ప్రతిపక్షాల అనుమానాలు వాస్తవం అవుతున్నాయి. కేవలం 240 మంది ఎంపీలతోనే భాజపా రాజ్యాంగాన్ని మార్చేస్తోంది. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళుతోంది. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐతో కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకోవచ్చు. వారిపై నేరం రుజువు కాకపోయినా.. పదవుల నుంచి తప్పించవచ్చు" అని మంగళవారం అర్ధరాత్రి చేసిన పోస్టులో పేర్కొన్నారు.

## ఎన్డీఏ తరఫు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా
# సీపీ రాధాకృష్ణన్ నామినేషన్



న్యూఢిల్లీ: అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.రాధాకృష్ణన్ నామినేషన్ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లాంటి అగ్రనేతలు ఆయన వెంట ఉన్నారు. కూటమిలోని కీలక నేతలంతా హాజరుకావడంతో ఈ కార్యక్రమం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

## మేడారం మహా జాతర నిర్వహణకు
# నిధులు మంజూరు



– రాష్ట్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు మంజూరు

హైదరాబాద్ : మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## 6వేలపైగా యూఎస్
# వీసాలు రద్దు

సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. వలసచట్టం అమలు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు సమాచారం."ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి" అని ఆ అధికారి చెప్పారు. మొత్తం రద్దైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

# నిండుకుండలా
## కిన్నెరసాని జలాశయం



– రెండు గేట్లు ఎత్తి 10వేల క్యూసెక్కుల నీరు విడుదల...

పాల్వంచ(భద్రాద్రి కొత్తగూడెం): ఎగువన భారీ వర్షాలకు వస్తున్న వరదతో పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయం నిండుకుండలా మారింది. పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా.. మంగళవారం 404.60 అడుగులకు చేరింది. దీంతో రాత్రి రెండుగేట్లను ఎత్తి 10వేల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదలచేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మహబూబాబాద్, పాకాల కొత్తగూడ నుంచి గుండాల అటవీ ప్రాంతాల మీదుగా ఇల్లెందు,త్తగూడెం, టేకులపల్లి నుంచి భారీగా వరద జలాశయానికి చేరుతోంది. దీంతో అధికారులు డ్యాం వద్దనే ఉంటూ తక్షణచర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంత ప్రజలకు హెచ్చరికలను జారీచేశారు. గేట్లను ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రజలు వాగులు దాటవద్దని హెచ్చరికలు చేశారు. రైతులు పరివాహక ప్రాంతంలో నాట్లు, పొలం పనులకు వెళ్లవద్దని తెలిపారు. గేట్లనుఎత్తడంతో పాల్వంచ, బూర్గంపాడు మండల అధికారులు అప్రమత్తమయ్యారు.

## మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి
# నోటిఫికేషన్



– రూ. 3లక్షలకు దరఖాస్తు ఫీజు పెంపు...

మిగితా 7లో...

## గోదావరి జలాలు విడుదల చేయాలని
# రైతుల ధర్నా




జనగామ రూరల్,: కరువు ప్రాంతమైన జనగామ నియోజకవర్గం నీళ్లు లేక, పంటలు సక్రమంగా పండగ ఉన్న పంటలు కాపాడుకోవడం కోసం కాలువలో ఉన్న గోదావరి జలాలు విడుదల చేయడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పలువురు రైతులు ఆరోపించారు. బుధవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయాన్ని గోదావరి జలాలు విడుదల చేయాలని రైతులు కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం జనగామ- హుస్నాబాద్ ప్రధాన రహదారిపై పెద్దపాడు, పెదరామచర్ల, ఓబుల్ కేశవపూర్, బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామాల రైతులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువులు, కుంటల్లో గోదావరి జలాలు విడుదల చేసి ఇక్కడి బోరుబావులు ఎండిపోకుండా ఉండటానికి అధికారులు కృషి చేయాలన్నారు. వర్షాకాలంలోనే పొలాలు బీడుగా ఉన్నాయని గోదావరి జలాలు విడుదల చేస్తే కొద్దిగా గొప్ప పంటలు వేసుకోవడానికి వీలుంటుంది అన్నారు. కరువు ప్రాంతమైన జనగామ పై ప్రభుత్వం పట్టించుకొని గోదావరి కాలువలకు నీటిని విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల బాధను పట్టించుకుని కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని వేడుకున్నారు. ధర్నా నిర్వహిస్తున్న రైతులను పోలీసులు సర్దిచెప్పి ధర్నాను విరివింప చేశారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు కలిసి నీటిని విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# యూరియా కొరకు రోడ్ ఎక్కిన రైతులు...



**గంభీరావుపేట. ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి..**
ముందస్తు ప్రణాళిక లేక ఇబ్బంది పడుతున్న రైతులు..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజు యూరియా కొరకు ప్రధాన రహదారి అయినటువంటి కామారెడ్డి సిద్దిపేట రోడ్డుపై బైఠాయించారు, రైతులు మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పంటలకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రైతుల అవసరాలకు సరిపడే విధంగా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. మండలంలో విస్తీర్ణం, పంటల వివరాలు సేకరించి అవసరమయ్యే ఎరువులపై ముందస్తు ప్రణాళిక చేయాల్సి ఉండేదన్నారు. ముందస్తు ప్రణాళిక చేయకపోవడం వల్లే బస్తా యూరియా కోసం గంటల తరబడి అర్ధరాత్రి వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులకు కారణమైన యంత్రాంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గత నాలుగైదు రోజులుగా అన్నదాతలు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు,ఇప్పటికైనా యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు, దీనికి మద్దతుగా బి ఆర్ ఎస్ నాయకులుహొమద్దతు పలికారు,

# ఘనంగా రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు..



**చేగుంట ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి)**
చేగుంట మండలం వడియారం గ్రామంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో రాజీవ్ గాంధీ హయంలోనే అత్యధిక సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, తన ప్రధాన ఆశయాలలో భారత ఐక్యతను పరిరక్షిస్తూనే దేశాన్ని 21వ శతాబ్దం తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ పరమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, భాగ్యరాజు, పెంటారెడ్డి, జనార్దన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజాగౌడ్, దౌల్తాబాద్ మాజీ ఎంపీపీ దారా సత్యనారాయణ, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు ఆది బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేసిపోయింది...



**–మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి...**
**చేగుంట ఆగష్టు 20 (మన వార్త ప్రతినిధి)**
చేగుంట మండలం వడియారం గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు, వడియారం బైపాస్ వద్ద మంత్రికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు, కార్యక్రమానికి హాజరైన మంత్రి వెంకటస్వామిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, దౌల్తాబాద్ మాజీ ఎంపీపీ దారా సత్యనారాయణ మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలగా మార్చిందనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాట ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల కొరిక నిరహిస్తున్నామన్నారు,400 ఉన్న గ్యాస్ 900 లకు తోసుకెళ్లిన ఘనత బీజేపీదేనని, ఉచిత విద్య,వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని,9 వేల కోట్లతో సన్నబియ్యంకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంమని అన్నారు,బిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ లకె తప్ప అభివృద్ధి కోసం ఆలోచించ లేదనీ,బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళ కుటుంబ అభివృద్ధి కోసమే తప్ప ప్రజల కోసం పనిచేయలేదన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డ్స్ అందచేస్తమని,మెగా మెగా ప్రాజెక్ట్స్ ఇచ్చి కమిషన్లు తీసుకొని ఫామ్ హౌస్ లు కట్టుకున్నారనీ,బి ఆర్ ఎస్ అన్న చెల్లి ఆస్తుల గోడవలు పెట్టుకుంటుఉండటంతో పార్టీ గ్రాఫ్ మొత్తం పడిపోయిందనీ, బిజెపి ఇచ్చిన మాట ఏది కూడా నిలబెట్టుకోలేదనీ, కాంగ్రెస్కు బి ఆర్ ఎస్ బిజెపి తో పోటీ లేదనీకాంగ్రెస్ తోనే ఉందన్నారు,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ తో పని చేయాలనీ అన్నారు,స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకోవాలనీ ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షుడుశ్రవణ్ కుమార్ రెడ్డి, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ పరమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, భాగ్యరాజు, పెంటారెడ్డి, జనార్దన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజా గౌడ్, దౌల్తాబాద్ మాజీ ఎంపీపీ దారా సత్యనారాయణ, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు ఆది బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# అధికారులతో డిఎస్పీ సమన్వయ సమావేశం



**జహీరాబాద్, ఆగష్టు 20 (మన వార్త):** జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ అధ్యక్షతన స్థానిక పలు ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. రానున్న వినాయక చవితి సందర్భంగా జహీరాబాద్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహ ప్రతిష్టాపన కు, అనంతరం వినాయక నిమజ్జనం సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ మండపాలకు అవసరమైన విద్యుత్తు, రోడ్ల మరమ్మత్తు, పారిశుధ్య కార్యక్రమాలు, క్రేన్ లు, అవసరమైన చోట్ల బారికెట్లు ఏర్పాటు చేసుకోవాల్సి అవసరం ఉందని డిఎస్పీ గుర్తు చేశారు. గణేష్ నిమజ్జనం అయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు జరగకుండా, చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డిఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు దశరథ్, ఎంపిడిఓ మహేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ, ఆర్ అండ్ బి డిఈ శ్రీనివాస్, ఏఈ సంధ్య, విద్యుత్తు శాఖ పట్టణ ఏఈ నాగరాజు, నీటి పారుదల శాఖ జానకి రాం, పంచాయత్ రాజ్ శాఖ అధికారులతో పాటు పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్, గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్, కోహిర్ ఎస్ఐ టి నరేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వెండి పట్టగొలుసులు కడిగిస్తామని వచ్చిన అనుమానస్పద వ్యక్తులను పట్టుకున్న నర్మాల గ్రామస్తులు



**గంభీరావుపేట. ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి**
అదుపులో తీసుకున్న పోలీసులువెండి పట్ట గొలుసులు కడియాలు కడిగి ఇస్తాము అని యూపీ (ఉత్తర్ ప్రదేశ్) నుంచి వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని అనుమానస్పద వ్యక్తులను నర్మాల గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో నర్మాల బీసీ కాలోనిలో ఓ ఇద్దరు గుర్తు తెలియని అనుమానస్పద వ్యక్తులు వెండి పట్ట గొలుసులు, వెండి కడాలు కేవలం 50/–రూ కె కడిగి ఇస్తామని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓ ఇంట్లో మొగవారు ఎవరు లేని సమయంలో ఓ మహిళా కి మాయ మాటలు చెప్పి కాళ్ళకి వేసుకొని ఉన్న వెండి కడాలను తీయడంతో మహిళకి అనుమానం రావడంతో చుట్టూ ప్రక్కన ఉన్నవారికి చెబుతా అనేసరికి ఇద్దరు వ్యక్తులు పారి పోయారు.అదే సమయంలో గ్రామస్తులు చుట్టూ ప్రక్క వీధుల్లో చూసి ఇద్దరినీ పట్టుకొని వారి వద్ద ఉన్న బ్యాగుళ్ళో వస్తువులను బయట తీసి చూస్తే నాల్గు ఐదు రకాల కెమికల్ పౌడర్ మరియు యాసిడ్ బాటిల్ దొరకడంతో గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. ఇది ఇలా ఉంటే గత నెలలో గంభీరావుపేట మండల కేంద్రంలో సీతారాం బజారు కాలోనిలో ఇలాగే గుర్తు తెలియని వ్యక్తులు మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో కొంత మంది ఇండ్లల్లో మహిళల వద్ద వెండి పట్టగొలుసులు కడిగి ఇస్తాము అని చెప్పి వివిధ రకాల పౌడర్ మరియు యాసిడ్ తో కడిగి ఇస్తే పట్టగొలుసుల్లో 5 తులాల వరకు వెండి తక్కో వచ్చిందని పలువురు చెబుతున్నారు. వెంటనే పోలీస్ అధికారులు అదుపులో తీసుకొని విచారిస్తామని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సిన ఉంది.

# మానేరు జలాలకు పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్..కుడి కాలువకు నీటి విడుదల



**గంభీరావుపేట. ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి**
ఎగువ మానేరు ప్రాజెక్ట్ లో రెండు టీఎంసీల నీరుహాజరైన ఎస్పీ మహేష్ బి గితేగంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చేహొజారీ చేయనైనది.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మితక తనిఖీ



**గంభీరావుపేట. ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట.మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం–2 ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో అందించే ప్రజా ఆరోగ్య సేవలపై అడిగి తెలుసుకుంటూ, గర్భిణీ స్త్రీల నమోదు మరియు వారికి అందించే టీకాలపై, చిన్నారి0–5 సంవత్సరాల పిల్లలకు అందించే టీకాలపై రికార్డులను పరిశీలించి, ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీల నమోదును మరియు టీకాలు వెయ్యకుండా ఉన్న పిల్లలను గుర్తించి, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతను పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సకాలంలో టీకాలు అందించాలని, జ్వరాల నివారణలో డ్రై డే నిర్వహించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ సంపత్ కుమార్ మరియు ఇన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ , డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# తిప్పాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి



**వేములవాడ ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి)**
మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని తిప్పాపూర్‌లో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి, సమాచార విప్లవానికి బాటలు వేసిన దూరదృష్టి ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఆయన ఆలోచనలు ప్రేరణనిస్తాయని, ఆయన కలల భారతాన్ని సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, నామాల లక్ష్మిరాజు, ఇప్పపుల అజయ్, పీరు మహమ్మద్, నాగుల విష్ణు, దుర్గం పరశు రాం, వస్త్రాది కృష్ణ, సాబీర్, నాగుల మహేష్, తోటరాజు, దాడి మల్లేశం, ఇన్నారం సాగర్, కట్కూరి శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, కోయల్ కారం మస్తాన్ వలి, రజాక్, అక్కడ పెల్లి నరేష్, షాహిద్, ఇర్ఫాన్, సాబీర్, కూర దేవయ్య అంబాటి చందు, సాయిని అంజయ్య, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు నెరవేరుతున్నాయి ..సాగరం వెంకటస్వామి



**వేములవాడ ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ పట్టణంలోని భగవంతురావు నగర్ 26వ వార్డులో బుధవారం ఇందిరమ్మ ఇల్లు గడప పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి హాజరై లబ్ధిదారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి గడప పూజను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు లభిస్తున్నాయని తెలిపారు. స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు పత్రాలు కూడా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశామని వివరించారు. రెండవ విడతలో మరింత మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు రానున్నాయని చెప్పారు.లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఇళ్లు మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మాజీ కౌన్సిలర్ ముప్పిడి శ్రీధర్ బాబు, చిలుక రమేష్, పొంచెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి



**హసన్ పర్తి ఆగస్టు20(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం 1వ డివిజన్ ముచ్చర్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ముఖ్యఅతిథిగా కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాన్ని వాడుకోవడం ద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉంటుందని అన్నారు,కుల,మత,రాజకీయ పార్టీలకతీతంగా గ్రామస్తులంతా కలిసిమెలిసి ఉండాలని,మద్యనిషేధం కోరుతూ గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా అరికట్టడంలో గ్రామ అభివృద్ధి కమిటీ,యువత చేసిన కృషి అభినందనీయమని,మిగతా గ్రామాలు కూడా ముచ్చర్ల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఈ విషయంలో గ్రామస్థులకు పోలీస్ శాఖ ప్రతినిత్యం అండగా ఉంటుందని అన్నారు.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణమే దోషులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ముచ్చర్ల గ్రామంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న గ్రామ పోలీస్ అధికారి నాగపూరి యాదగిరి గౌడ్ ను ఈ సందర్భంగా ఏసీపీ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి సీఐ చేరలు,ఎస్సై రవికుమార్, సిద్దయ్య,కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, గ్రామస్తులు కూడా మాజీ చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెద్ది ఇంద్రసేన రెడ్డి,మాదూరి మనోహర్,మండల రవీందర్,చల్ల వెంకటేశ్వర్ రెడ్డి సుర ప్రతాప్,దామెర శ్యామ్, సారయ్య మాట్టడ సాంబయ్య, ప్రతాప్,జితేందర్,సాంబరాజు, పులిగారి రాజేష్,సుర ప్రమోద్, రాము యాదవ్,కంచరకుంట్ల మల్లారెడ్డి,సుధాకర్ రెడ్డి రావుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు

## రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయురాలికి పీహెచ్ డీ పట్టా



**–ఉపాధ్యాయురాలిని అభినందించిన ప్రిన్సిపాల్ జి.గంగాధర్..**

**ఇల్లంతకుంట ఆగస్టు 20 (మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో మోడల్ స్కూల్ లో జీవశాస్త్రం ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రాగ మాలిక పీహెచ్ డి పట్టా పొందారు.మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ శర్మ,ఇస్రో అధ్యక్షుడు వి.నారాయణ,ఉస్మానియా వర్సిటీ ఉపకులపతి ల చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను స్వీకరించారు.(ఇన్సెక్ట్ పెస్ట్ మేనేజ్మెంట్ ఇన్ టెక్టోనా గ్రాండీస్)అనే అంశంపై ప్రొఫెసర్ ఎం.మాధవి పర్యవేక్షణలో పరిశోధనలు చేసి ఈ గౌరవాన్ని అందుకున్నారు.ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయురాలు డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు రాగ మాలికను హృదయపూర్వకంగా అభినందించారు.

## ఉపరాష్ట్రపతి పదవికి బీసీలు అర్హులు కారా..!



**– ఇండియా కూటమికి బీసీలు కనిపించరా...**
**– బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ సూటి ప్రశ్న...**

**దేవరకద్ర,ఆగస్టు20(మన వార్త ప్రతినిధి)**
భారతదేశ రెండో అత్యున్నత ఉపరాష్ట్రపతి పదవికి దేశంలో బీసీలు అర్హులు కారా.. ఇండియా కూటమికి గానీ కాంగ్రెస్ పార్టీకి గానీ బీసీలు కనబడలేదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ...భారతదేశ స్వాతంత్రనంతరం ఇంతవరకు ఒక బీసీ బిడ్డ ఉపరాష్ట్ర పదవికి నోచుకోలేదని,ఈ సారి ఎన్డీఏ ప్రభుత్వం ఒక బీసీ బిడ్డ రాధాకృష్ణన్ కు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే అని అన్నారు. ముఖ్యమంత్రి పత్రిక సమావేశంలో తెలంగాణ ఆత్మ గౌరవం కోసం మన బిడ్డను అందరం ఓటు వేసి గెలిపించుకోవాలని అనడం చాలా విడ్డూరం,రాహుల్ గాంధీ సామాజిక న్యాయం అంటూ దేశవ్యాప్తంగా ముందుకు వెళ్తున్నాడు,తెలంగాణలో బీసీలకు న్యాయం కావాలని కులగణన చేయించినటువంటి వ్యక్తికి ఎందుకు ఒక బీసీ బిడ్డ కనిపించలేదు అని సూటిగా అడుగుతున్నామన్నారు.దేశంలో 60 శాతం పైగా ఉన్న బీసీలు ఇండియా కూటమికి కనబడలేదా! ఒక బీసీ బిడ్డకు అవకాశం కల్పించి ఆత్మగౌరం కోసం, సామాజిక న్యాయం కోసం అడుగులు వేద్దాం అంటే బాగుండేదనీ ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించి మన ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, తెలుగువాడిని గెలిపించుకుందాం అని ముఖ్యమంత్రి అంటే ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని శ్రీనివాస్ సాగర్ అన్నారు.సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఏమైనా బీసీలకు న్యాయం చేశాడా అని శ్రీనివాస్ సాగర్ ప్రశ్నిస్తూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరిన సందర్భంలో బీసీల లెక్కలు తేల్చిన తర్వాత రిజర్వేషన్ల గురించి చూద్దామన్న వ్యక్తి కి నేడు బీసీలు ఎలా ఓటు వేసి గెలిపిస్తారని ఆయన అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని,డిల్లీలో ధర్నాలు చేసిన కాంగ్రెస్ పార్టీ దేశ ఉప రాష్ట్రపతి ఎన్నికలలో మాత్రం అగ్రకులానికి చెందిన వ్యక్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా నియమించి సామాజిక న్యాయాన్ని మరోసారి గంగలో కలిపిందన్నారు.

## న్యూ శివ ఐ కేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆంక్షా రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో న్యూ శివ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ శివ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ యజమాని సుధాకర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అనుభవం కలిగినటువంటి డాక్టర్ చే కంటి వైద్యం అందించాలని, యువత వ్యాపారాల్లో రాణించాలని, ఈ ప్రారంభోత్సవానికి తనను ముఖ్యఅతిథిగా పిలిచినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్కహారాములుహాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, యాదగిరి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, నాయకులు నక్క రేగొండ గౌడ్, అజ్గర్, శ్రీను, కొండల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, దప్పు గణేష్, జూపల్లి లక్ష్మణ్, ఈదుగాని శివులు, ప్రేమ్ కుమార్, సురేష్, నరేష్ గౌడ్, సమీర్, ఆఫ్రోజ్, హస్సన్, తదితరులు పాల్గొన్నారు.

## దామెరలోని మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ఆగస్టు 20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని దామెర కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా మహిళా కుట్టు శిక్షణ కేంద్రం ట్రైనర్స్,కుట్టు శిక్షణలో మెలకువలు నేర్చుకుంటున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడారు.కుట్టు శిక్షణ కేంద్రం గురించిన వివరాలను నిర్వాహకులు, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది మహిళలు శిక్షణ పొందారని,కుట్టు శిక్షణలో నైపుణ్యాభివృద్ధిని ఎలా పెంపొందిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.శిక్షణానంతరం ఉపాధి అవకాశాలను గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు శిక్షణలో నైపుణ్య అభివృద్ధిని సాధించాలని మహిళలకు సూచించారు.శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.మహిళా కుట్టు శిక్షణ నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను,సెర్ఫ్ అడిషనల్ డిఆర్డివో వెంకటేశ్వర్లు,ఎంపీడీవో కల్పన, డిపిఎం రాజేంద్రప్రసాద్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్నేహితుల సహకారంతో వికలాంగుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**–ఉస్మానియా యూనివర్సిటీ వికలాంగ జేఏసీ నాయకుడు మారవేణి చంద్రశేఖర్ యాదవ్...**

**ఇల్లంతకుంట, ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన కరకవేణి లక్ష్మి ఆగస్టు 15న ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు.ఆమె భర్త కరకవేణి రాజు చూపులేని వికలాంగుడు.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు,కుమారుడు వరుణ్ 9వ తరగతి,కూతురు వైష్ణవి 5వ తరగతి,ఇద్దరు పిల్లలు చదువుకుంటున్నారు.తండ్రికి చూపు లేకపోవడం వలన,ఇంతకాలం కుటుంబానికి పెద్ద దిక్కుగా తల్లి లక్ష్మి కుటుంబాన్ని పోషించింది.కానీ ఆమె అకస్మాత్తుగా మరణించడంతో,పిల్లలు తీవ్ర బాధలో కుమిలిపోతున్నారు."మా కుటుంబాన్ని ఎవరు పోషించాలి..?అని వారు రోదిస్తున్నారు.ఈ కష్ట సమయంలో దాచారం గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ వికలాంగ జేఏసీ నాయకుడు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ తన స్నేహితుల సహకారంతో బుధవారం ఆ కుటుంబానికి రూ.8,800 ఆర్థిక సహాయం అందజేశారు.చంద్రశేఖర్ మాట్లాడుతూ,"మండలం లోని ప్రజలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి ఆ కుటుంబానికి తోడుగా నిలవాలి అని పేర్కొన్నారు.అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కూడా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తాను" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మారవేణి రాజు,రగుడ కనకయ్య,గజ్జెల రాజమల్లు,నరికే మల్లేష్ గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హనుమకొండ ఆగస్టు 20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి,కేజీబీవీ పాఠశాల,స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యాధికారులు సిబ్బందిని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఎల్కతుర్తి లో పురోగతిలో ఉన్న పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి తహసీల్దార్ ప్రసాద్ రావు ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రవిబాబు,పలు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అల్వాల్‌లో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఆగస్టు 20 మన వార్త :** మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా అల్వాల్ మెయిన్ రోడ్ లోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఘనంగా నివాళులుఅర్పించారు.కేక్ కటింగ్ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక అతిథిగా పాల్గొని,రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం, కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, ఏ–బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, నాగేశ్వరరావు, సురేందర్ రెడ్డి, ఉదయ్, మల్లికార్జున్, సూర్య కిరణ్, కృష్ణ గౌడ్, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, భాస్కర్, శశికళ, శకుంతల, జ్యోతి తదితరులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మైనంపల్లి హనుమంతరావు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,ఆగస్టు 20 మన వార్త :** అల్వాల్ మాధవీనగర్ లోని సుప్రజా అపార్ట్మెంట్స్‌కు చెందిన కృష్ణారెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరైన 60,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, ఏ–బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, నాగేశ్వరరావు, సూర్య కిరణ్, శ్రీనివాస్ యాదవ్, సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, ఉదయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్‌లో డ్రైనేజీ అభివృద్ధి పనులు ప్రారంభించారు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఆగస్టు 20 మన వార్త :** అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ పరిధి లోని మచ్చ బొల్లారం రైల్వే ఎంప్లాయిస్ కాలనీ, లక్ష్మమ్మ ఎన్క్లేవ్ ప్రాంతాల్లో రోడ్లు మరియు డ్రైనేజీ అభివృద్ధి పనులు లను ప్రారంభించారు.కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ. జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షల నిధులుమంజూరయ్యాయి నిధులతో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులు చేపట్టి, త్వరలోనే పూర్తి చేస్తాం అని తెలిపారు.ఈ నిధుల కృషి చేసిన మల్కాజిగిరి కాంగ్రెస్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇచ్చి జబ్బులను కొనితెచ్చుకుంటున్నాము..



**- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కటిన చర్యలు తప్పవు....**

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):** ప్రజలకు అనువుగా ఉండేందుకు మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కటిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లాంటులో అపరిశుభ్రత, వాటర్ క్యాన్లలో పురుగులు నాణ్యత ప్రమాణాలు పటించకపోవడంతో ఆ ప్లాంటుకు తాళం వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90 రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో క్లోరిన్ ఎంత శాతం కలపాలో కూడా తెలియని వర్కర్లను షాప్ లలో ఉంచుతున్నారని, క్యాన్ల లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి జబ్బులను కొని తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని చెప్పారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసినా రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో ప్రజలు ఎల్లప్పుడూ మిషన్ భగీరథ నీటిని కానీ, ప్లాంట్ లో కొన్న నీటిని కానీ కాచి చల్లార్చి తాగాలన్నారు. ప్రజలు తాగే ప్రతి నీటిని కాచి చల్లార్చాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని వారు చేసుకోవాలని, బి.ఎస్.ఐ. సర్టిపై ఉన్న క్లోరిన్ నే కలపాలన్నారు. తొందర్లోనే అన్ని షాపులు తనిఖీలు చేస్తామని, ప్రజలకు హాని కలిగించే వాటర్ ప్లాంట్ ను సీజ్ చేస్తామని, షాప్ లోని వర్కర్ లకు కానీ, యజమానులకు కానీ నీటిలో క్లోరిన్ ఎంత మేరకు కలపాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం గణేష్ హెూల్ సేల్ షాపును తనిఖీ చేశారు . అందులో అమ్మే పలు వస్తువుల గడువు కాలం పరిశీలించి, నిషేధించిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై జరిమానా విధించారు. పట్టణంలో నిషేధించిన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చి దిద్దడంలో సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియా వాడండి అద్భుత లాభాలు పొందండి...



**రామాయంపేట ఆగష్టు 20 (మన వార్త ప్రతినిధి)** నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి నానో యూరియా కేవలం 500 మిల్లీలీటర్లు ఒక బస్తా సాంప్రదాయ యూరియాతో సమానమని,రైతులు క్రమక్రమంగా ఈ నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారనీ ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజు నారాయణ తెలిపారు, రామయంపేట మండలం, రామయంపేట పట్టణ శివారులో నానో యూరియా పిచికారి చేసిన నర్సింలు అనే రైతు యొక్క వరి పంట క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 13వేల ఎకరాల్లో వరి పంట సాగైందని ప్రస్తుతం వరి పంట పిలకలు వేసే దశలో ఉందని ఈ దశలో నానో యూరియాను పిచికారి చేసుకున్నట్లయితే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు సాంప్రదాయ గుళికల రూపంలో ఉండే యూరియా వాడినప్పుడు కేవలం 30 శాతం మాత్రమే మొక్క స్వీకరించే అవకాశం ఉంది మిగతా 70 వృధాగా పోయే అవకాశం ఉంది దీని ద్వారా రైతుకు పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా అధిక మోతాదులో యూరియా వాడాల్సిన అవసరం ఏర్పడుతుందనీ అధిక యూరియా వాడడం వల్ల పంటలలో చీడపీడల సమస్య ఎక్కువగా ఏర్పడి పంట దిగుబడి పై తీవ్ర దుష్ప్రభావం ఉండడంతో పాటుగా రైతుకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విస్తృతంగా నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించడం జరుగుతుంది. కొందరు ఔత్సాహిక రైతులు ఈ నానో యూరియాను వాడి మంచి ఫలితాలు ఉన్నాయని వారి అభిప్రాయం తెలియజేయడం జరిగిందన్నారు. ఈ నానో యూరియా ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినటువంటి ద్రవరూప ఎరువైనటువంటి నానో యూరియా చిన్నచిన్న కణాలుగా విభజించబడి నేరుగా మొక్కల యొక్క పత్ర రంధ్రాలకు వెళ్లడం ద్వారా సుమారుగా వేసిన ఎరువులు 80 మొక్కకు అందే అవకాశముంది ఈ పద్ధతిలో రైతుకు తక్కువ ఖర్చుతో పాటుగా ఎరువుల వినియోగ సామర్థ్యం అధికంగా ఉండటం వల్ల పంటలు దిగుబడిపై మంచి ప్రభావం ఉండే అవకాశం ఉంది కావున రైతులు సాంప్రదాయ యూరియాకు బదులుగా ఈ నానో యూరియాను వాడాల్సిందిగా రైతులకు సూచించారు,ఈ రోజు రైతు క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది. నానో యూరియా వాడిన రైతు కూడా నానో యూరియా వల్ల పంట బాగా ఉందని తెలిపారు, మండల వ్యాప్తంగా 3000 బాటిల్ల నానో యూరియా అందుబాటులో ఉన్నదని కావాల్సిన రైతులు నానో యూరియా వాడాలని రైతులు రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ తో పాటు రైతులు రాములు, నర్సింలు, కిషన్, పాల్గొనడం జరిగింది

# శ్రీ సీతారామ కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎఫ్ డీ సీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి



**-సీతారాముల కళ్యాణం జరిపించిన మ్యాకల చంద్రకళ కనకయ్య ముదిరాజ్ దంపతులు..**

**-ఘనంగా పునర్వసు నక్షత్రం పూజలు...**

**గజ్వేల్ ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు, బిఆర్ఎస్ బి సి సెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ శ్రీ సీతారామచంద్ర మూర్తి అనుగ్రహం ఉండాలని, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని, శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, చక్కగా రాములోరి కళ్యాణం నిర్వహించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులకు దేవదేవతల అనుగ్రహం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ మెయిన్ రోడ్డు చౌరస్తా అభివృద్ధి పనులు వేగవంతం



**-ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అభివృద్ధి పనులను పరిశీలించారు...**

**-ఈ చౌరస్తా అభివృద్ధి వనులు సింగరేణి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి...**

**గోదావరిఖని ఆగస్టు 20 ( మన వార్త ప్రతినిధి )** గోదావరిఖని లక్ష్మీనగర్ మెయిన్ చౌరస్తాలో అభివృద్ధి కార్యక్రమాలు భాగంగా హైడ్రా పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ పనులు సింగరేణి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. చౌరస్తా అభివృద్ధి పనులను స్థానిక ప్రజలు ఆశాజనకంగా స్వాగతిస్తున్నారు. ఈ పనులను గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐ రమేష్ పర్యవేక్షిస్తూ భద్రతా చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రేరణతో వేగవంతమవుతున్నాయి. ప్రజల సౌకర్యం, రహదారి విస్తరణ, రవాణా సౌలభ్యం కోసం ఈ పనులు కీలకంగా మారనున్నాయి.

# జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన



**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పరిశీలించారు. కళాశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మైనర్ రిపేర్ పనులను పరిశీలించారు. కళాశాల విద్యార్థులకు సమావేశ మందిరము మరియు ఇతరత్రా పనులు గ్రిల్స్, మెట్లు, ఫ్యాన్లు, కరెంటు నకు సంబంధించినవి వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ వి ఆంజనేయరావు వివరించారు. విద్యార్థులకు మీటింగ్ హాల్ లేనందున ఆడిటోరియం ఆవశ్యకత వివరించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడి కార్డ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి పాఠాలు నేర్చుకొని ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. కళాశాల ఆవరణలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను, చెత్తా చెదారము లను తొలగించి, మొక్కలు నాటారు. అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ని శాలువాతో కళాశాల ప్రిన్సిపాల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి ఆంజనేయరావు, అధ్యాపకులు కే సుగుణ, ప్రసాద్, జీ తులసీదాస్, కె.వి వాసుదేవరావు, కే మురళీమోహన్, జై విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సుహాసిని, లైబ్రేరియన్ రాజేశం, వెంకటరమణ, రాజేందర్, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ప్రతిష్ఠాపన కు ముందస్తు అనుమతులు తీసుకోవాలి



**-ప్రజలు తిరిగే రోడ్లపై గణేష్ ను ప్రతిష్ఠించ రాదు...**

**జహీరాబాద్, ఆగష్టు 20 (మన వార్త):** జహీరాబాద్ మండల పరిది ప్రాంతాల్లో వినాయక చవితికి ప్రతిష్ఠించే గణేష్ మండపానికి పోలీసుల అనుమతులు తప్పని సరి తీసుకోవాలని గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ సూచించారు. మండపాల బాధ్యులు శీశ్రీఅఎవజూశీత్మీశ్రీ.ంజూశీశ్రీఅఎవ.ప్ర్శీజ.అఅ/అఅసవఇ.ష్ట్రఎ% లింకు ద్వారా గణేష్ విగ్రహ వివరాలు నమోదు చేసి నమోదు కాపీని జహీరాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్ లో అందజేయాలని పేర్కొన్నారు. గణేష్ మండపాలను రోడ్లపై, ప్రజలు తిరిగే దారిలో ప్రతిష్ఠించి ప్రజలకు ఇబ్బందులు కలిగించ కూడదన్నారు. తగినంత దూరంలో వాహన పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్తు శాఖ నుండి కచ్చితంగా అనుమతి తీసుకోవాలని, డిజే సౌండ్ సిస్టం కు అనుమతి లేదని, టపాసులు పేల్చ రాదని, ఇసుక, నీటి డ్రమ్ములు అందుబాటులో ఉంచాలని, మండపాల వద్ద ఇద్దరు, ముగ్గురు వలంటీర్లు ఉండాలని, అసాంఘిక కార్య కలాపాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టం పెట్ట రాదన్నారు. తనిఖీ లకు వచ్చిన పోలీసులకు సహకరించాలని, అత్యవసర సమయాలలో 100 కు గానీ, పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని అన్నారు.

# గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి...



**-ఎస్ఐ యుగంధర్ రెడ్డి...**

**పెబ్బేరు.ఆగస్టు20 (మన వార్తప్రతినిధి)** గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ యుగంధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఉత్సవాలను హిందూ, ముస్లింలు సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. మండపాల వివరాలను పోలీసుస్టేషన్ లో తప్పక నమోదు చేయించుకోవాలని సూచించారు. మండపాలు, ఉత్సవాల్లో ఏమైనా ఇబ్బందికర సంఘటనలు జరిగితే మండపాల నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు. లౌడ్‌స్పీకర్లు, డీజేలకు అనుమతి తప్పనిసరన్నారు. రాత్రి పదిలోపు పూజలు, ఇతర కార్యక్రమాలన్నీ ముగించాలని సూచించారు. మద్యం సేవించికానీ, అనుమతి లేని కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# రాజీవ్ గాంధీ 81వ జయంతిలివేడుకలు ఘనంగా నిర్వహించారు



**దుబ్బాక ఆగస్టు 20 మనవార్త ప్రతినిధి** చేగుంట మండలం వడియారం గ్రామంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి సిద్దిపేట జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి రాయపోల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సత్తుగారి రవీందర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ గొర్రె మహేందర్ రెడ్డి రాయపోల్ మండల్ యూత్ నాయకులు బండారు సతీష్ గౌడ్ కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు కర్రే ఎల్లం ఈస్తారు రాజు పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## పొత్తూరులో వయ్యారిభామ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం..




**ఇల్లంతకుంట ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో బుధవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (ఏరువాక కేంద్రం) కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వయ్యారిభామ కలుపు నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.మహాత్మా జ్యోతిబా ఫూలే మహిళా వ్యవసాయ కళాశాల రావేప్ విద్యార్థినులు వసుంధర,శ్రేయ,దివ్య,దివ్య తరుణి,పూజిత మరియు అశ్రీత,గ్రామంలోని రైతులకు వయ్యారిభామ మొక్క ప్రమాదకరత,పంటకు కలిగే నష్టం, ప్రజల మరియు పశు వుల ఆరోగ్యంపై దాని ప్రతికూల ప్రభావాల గురించి వివరించారు.విద్యార్థినులు రైతులను,వయ్యారిభామ పూత పూయకముందే వేర్లతో సహా పీకి బురదలో తొక్కి ధ్వంసం చేయాలని,పంట పొలాల్లో మొలచిన వయ్యారిభామను పీకి శుభ్రంగా ఉంచాలని సూచించారు.

## జిల్లాలో టాస్ ప్రవేశాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలి...



**-నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రవేశాలను పెంచే దిశగా జిల్లాలో చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన ప్రవేశాల లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , జిల్లా విద్యాధికారి క్రమం తప్పకుండా పర్యవేక్షించి సమర్థవంతమైన యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని వయసు వర్గాల వారికి విద్యా అవకాశాలు అందించడంలో , జిల్లాలో అక్షరాస్యత పెంపులో టాస్ ప్రవేశాల విస్తరణ కీలకమని అన్నారు. ముఖ్యంగా పాఠశాల మానేసిన "డ్రాప్అవుట్" విద్యార్థులకు టాస్ ద్వారా మళ్లీ చదువు కొనసాగించే ప్రత్యేక అవకాశం లభిస్తుందని తెలిపారు.

## పారిశుద్ధ్యం సీజనల్ వ్యాధులపై చర్యలు చేపట్టాలి



**-ప్రతి గ్రామాలలో శుక్రవారం ఫ్రై డే డ్రై డే నిర్వహించాలి...**
**-జూమ్ మీటింగ్ ద్వారా ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో మూడు రోజులపాటు పారిశుద్ధ్యం పనులకు , సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు జూమ్ మీటింగ్ ద్వారా డివిజనల్ పంచాయతీ అధికారులు , ఎంపీవోలు పంచాయతీ సెక్రటరీలు , వైద్య సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. మూడు రోజులపాటు అందుబాటులో ఉండి , గ్రామాలలో పారిశుద్ధ్యం పనులు , సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఆయిల్ బాల్స్ ను వాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు. ట్యాంకులలో వాటర్ నిల్వ ఉన్నచోట ఆ నీటి మొత్తాన్ని పారవేయాలి అన్నారు. ఓ హెచ్ యస్ ఆర్ ట్యాంకులను నెలలో మూడు సార్లు క్లీన్ చేయాలన్నారు. ట్యాంకులను బ్లీచింగ్ , క్లోరినేషన్ తో క్లీన్ చేసి కొత్త నీటిని నింపాలన్నారు. గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామాల్లోడెంగ్యూ , మలేరియా , ఇతర సీజనల్ వ్యాధులు , విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీ రాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అవసర మైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ , మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుధ్య పనులకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ , చికెన్ గున్యా , మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. గ్రామాలలో వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు , పోల్స్ గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. గ్రామాలలో పాఠశాలలో , అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉంచకుండా ముందుకు ప్రవహించే లా డ్రైన్లను శుభ్రం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పి ఎచ్ సి సెంటర్ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-డాక్టర్లు సిబ్బంది ఎంతమంది ఉన్నారని ఆరా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
పిఎచ్ సి లో ఎంత మంది డాక్టర్స్ , సిబ్బంది ఉన్నారు అందరూ వచ్చార లేదా అని రిజిస్టర్ చెక్ చేశారు. ఆసుపత్రిలో మెడిసిన్స్ అన్ని అందుబాటులో ఉన్నాయని అడిగారు. వానాకాలం సీజన్ కాబట్టి సిజనల్ వ్యాధులు మెడిసిన్స్ , పాములు కూడా ఏమైనా కరిచినపుడు వేయాల్సిన యాంటి వెనమ్ లాంటి ఇంజెక్షన్స్ ఉన్నాయా అడిగారు. గత నెలలో ఈ మండలం పరిధిలో ఎన్ని ఈ డి డి లు ఉన్నాయి , ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని డెలివరీలు అయ్యాయి , ప్రైవేట్ ఆసుపత్రులలో ఎన్ని అయ్యాయి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రి నార్మల్ డెలివరీల సంఖ్య పెరగాలి , మన ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా మెరుగైన సేవలు ఉన్నాయి. ఆశలు గర్భిణి స్త్రీ లతో ఎల్లపుడు మాట్లాడుతూ ఉండాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో వాటర్ సమస్య ఉంది , వాష్ రూమ్ లు సరిగా లేవు అని ఆసుపత్రి సిబ్బంది చెప్పడంతో వెంటనే సంబధిత పంచాయతీ రాజ్ ఏ ఈ కి చెప్పి చేయిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మి మరణంతో కష్టాల్లో మునిగిన కుటుంబానికి ముదిరాజులు ఆర్థిక సహాయం..



**ఇల్లంతకుంట, ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామానికి చెందిన ముదిరాజు పేదింటి ఆడబిడ్డ కరిక వేణి లక్ష్మి ఆగస్టు 15న దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణించారు.లక్ష్మి తన కుటుంబానికి ఏకైక ఆదారంగా కష్టపడి జీవనోపాధి నడిపించేది.ఆమె మరణంతో ఇద్దరు చిన్నారులు,చూపు లేని భర్త కరికవేని రాజు దుఃఖసాగరంలో మునిగిపోయి,కుటుంబ పోషణ పెద్ద సవాలుగా మారింది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బుధవారం బాధిత కుటుంబానికి చేయూతగా మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఇల్లంతకుంట ఆధ్వర్యంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు చొప్పరి రామచంద్రం,జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గొడుగు నర్సయ్య, మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఇల్లంతకుంట అధ్యక్షులు ఎల్లవేని రమేష్, మండల మాజీ అధ్యక్షులు కంకటి ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి కొమ్ముల నర్సింగం,ఇల్లంతకుంట మత్స్యశాఖ విభాగం అధ్యక్షులు కుడుముల నాగరాజు,కోశాధికారి కుక్కల రామచంద్రం,ఉపాధ్యక్షులు పండుగ వెంకన్న,కరికవేని సురేష్,దుర్మొట్ల స్వామి,పల్లె బాలయ్య,రెడ్డవేని నర్సింగం,దుర్మొట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పైన మా నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదు



**కోడె రమేష్ గంభీరావుపేట. ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి.**
తెలంగాణ రాష్ట్రంలో అధికారమే పరమావధిగా ఆరు గ్యారంటీలు 420 హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని ఇచ్చిన హామీలను క్షేత్రస్థాయిలో అమలుచేసి సత్తా లేక బిజెపి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నిన్నటి రోజున కాంగ్రెస్ పార్టీకి చెందినవారు యూరియా కోసం రైతుల పట్ల సవతి తల్లి ప్రేమను ఒలకపోస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ జిల్లాలో యూరియా కొరత లేదు అని చెబుతా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల పట్ల మాటకు మతిలేక మా బీజేపీ పార్టీ పైన నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకు ముందుకు రైతులకు ఇచ్చిన ఇచ్చిన హామీలలోసన్నరకం వరి ధాన్యానికి 500 బోనస్ చెల్లించాలని సోయి లేదురబీ మరియు ఖరీఫ్ పంటకు సంబంధించి రైతు భరోసా చెల్లించాలిఉపాధి హామీ కూలీలను రైతులకు అనుసంధానం చేస్తున్న హామీని అమలు చేయాలి భూమిలేని వారి పేదవారికి (రైతు కూలీలకు) 12,000 రూపాయలు చెల్లించాలి. వ్యవసాయానికి కరెంటు లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన నాణ్యమైన విద్యుత్ అందించాలి కాంగ్రెస్ పార్టీ వెంటనే అమలు చేయాలి చేతకాకపోతే రాష్ట్ర రైతంగానికి క్షమాపణ చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి అని భాజపా మండల అధ్యక్షులు కోడే రమేశ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతనే రైతుల కోసం మాట్లాడాలి. డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులకు ఒక్కటే హెచ్చరిస్తున్నాను భారతీయ జనతా పార్టీ పైన మా నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజిత్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ సీనియర్ నాయకులు కృష్ణ కాంతి యాదవ్ డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ తిరుపతి రవీందర్ నాయక్ పుల్యా రోడ్డ రాజు నరేష్ నవీన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి...



**-లబ్ధిదారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధ వారం రోజు మోటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టరర్. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఎం పి డి ఓ ని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు నిర్మాణం పూర్తి అయినంత వరకు ఇండ్ల పోటోలు తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేసారా , లబ్ధిదారులకి వల్ల అకౌంట్ లలో డబ్బులు పడ్డాయా ఎక్కడ అయినా పెండింగ్ లో ఉన్నాయని అడిగారు. లబ్ధిదారులు అందరూ కూడా త్వరగా వారి ఇండ్ల నిర్మాణాలని పూర్తి చేసుకోవాలి అని డబ్బులు ప్రతి సోమవారం మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి అని తెలిపారు. మేస్త్రీ లకు కూడా ఎక్కువ డబ్బులు తీసుకోకుండా , మండల అధికారులు నిర్ణయించిన రేట్లు ఇవ్వాలి అని చెప్పారు. లబ్ధి దారులకు ఇటుక , సిమెంట్ , స్టీల్ కూడా తక్కువ ధరకు మాట్లాడి ఇప్పించాలి అని స్థానిక ఎమ్మెల్యే ఎంపీడిఓ , మండల స్పెషల్ ఆఫీసర్ కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధ అధికారులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు...



**-పంటకు సరిపడ యూరియా ఉంది..రైతులు ఆందోళన చెందోద్దు...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
వానాకాలం పంటకు సరిపడ యూరియా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రోజు ఆత్మకూర్ మండలంలోని ఫర్టిలైజర్ షాపులు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన , అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. షాప్ లైసెన్స్ , ఎరువుల లైసెన్స్ లు ఉన్నాయా.. లేవా అని చెక్ చేయడం జరిగింది. షాప్ లో ఉన్న యూరియా , డిఏపి స్టాక్ ని పరిశీలించడం జరిగింది.యూరియా పూర్తిగా అయి పోవడంతో వెంటనే సంబంధిత అధికారులకి ఫోన్ చేసి యూరియాను పంపించాలన్నారు.షాప్ లో ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతుతో మాట్లాడారు.షాప్ యజమాని రేట్లు ఎక్కువ కి ఇస్తున్నడా , తక్కువ కి ఇస్తున్నారా అని ఆరా తీశారు. షాపు వాళు ఈ యూరియానే కొనుగోలు చేయాలని ఏమైనా ఒత్తిడి పెడుతున్నారని రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన మందులు , విత్తనాలు రిజిస్టర్లు ఉండాలని అన్నారు. నానో యూరియా సరఫరా చేస్తున్నారా , గతంలో నానో యూరియా వాడిన రైతులు ఉంటే వాళ్ళతో మాట్లాడి నానో యూరియా పంటలకి వాడటం వలన జరిగే లాభాన్ని మిగతా రైతులకు అర్థం అయ్యేలా ప్రచారం చేయించాలి అన్నారు.నానో యూరియా యొక్క ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఫర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ భూ కబ్జాను అడ్డుకోవాలని వినతి



**జహీరాబాద్, ఆగష్టు 20 (మన వార్త):** అక్రమంగా కబ్జాకు గురి అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని బిజెపి నాయకులు ప్రభుత్వ అధికారులకు వినతులు ఇచ్చారు. జహీరాబాద్ పట్టణం లాల్ సబ్ మహేల లో గల సుమారు 8 వేల చదరపు గజాల పాత తహసీల్దారు కార్యాలయ భూమి ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. అట్టి ప్రభుత్వ భూమి లో కొందరు ప్లాట్లు వేస్తామని, మరి కొందరు మత ప్రార్థనా మందిరం నిర్మిస్తామని అక్రమంగా కబ్జా చేస్తున్నారని జహీరాబాద్ ఆర్డీఓ కు, తహసీల్దారు కు, పురపాలక సంఘం కమిషనరు కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కబ్జా ను అడ్డుకోక పోతే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పూల సంతోష్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుధీర్ భండారి, పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సంతోష్, నాయకులు గడ్డం శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానానికి విల్ చైర్స్ అందజేసిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వైకుంఠ ధ్వారం వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వికలాంగుల సౌకర్యార్థం దేవస్థానానికి విల్ చైర్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట స్వామి వారి దర్శనానికి వచ్చే వికలాంగులు , వయో వృద్ధుల దర్శనం కోసం ఉప్పల్ కి చెందిన లైఫ్ మెడికల్ సిస్టమ్స్ అధినేత ఉషా కిరణ్ ఆలయానికి 10 విల్ చైర్స్ ని డోనేట్ చేయడం జరిగిందన్నారు. ఈ విల్ చైర్స్ ని బుధవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య దేవస్థానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ ధ్రువపత్రాలను అందజేసిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాననసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అరుట్ల కమలాదేవి..రామచంద్రరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజు టైలరింగ్ , ఎంబ్రాయిడరీ కంప్యూటర్ శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , మాజీ మంత్రి ఆలేరు మాజీ శాసనసభ్యులు మోత్కుపల్లి నర్సింహులు హాజరయ్యారు. ముందుగా అరుట్ల కమలాదేవి రామచంద్రరెడ్డి గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టైలరింగ్ , ఎంబ్రాయిడరీ , కంప్యూటర్ శిక్షణ ధ్రువపత్రాలను శిక్షణ పొందిన వారికి పంపిణీ చేసిన అనంతరం సమావేశంలో పాల్గొన్ని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను అరుట్ల కమలాదేవి రామచంద్రరెడ్డి ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**దుబ్బాక ఆగస్టు 20 మనవార్త ప్రతినిధి**

చేగుంట మండలం వడియారం గ్రామంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం స్వీట్లు పంపిణి చేసారు టీఆర్ఎస్ పార్టీ నుండి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ దార సత్యనారాయణని కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి ఆది బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మాజీ వైస్ ప్రెసిడెంట్ దుద్దెడ స్వామి మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దశరథ్ రెడ్డి కార్యకర్తలు బుచ్చిరెడ్డి నరసింహారెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కాల్వర్ట్ వద్ద గంగమ్మకు పూజలు చేసిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాననసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బైరం నగర్ లో భారీ వర్షాలతో కాల్వర్ట్ వద్ద పెద్ద ఎత్తున్న అలుగు పారుతుండటంతో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నుతంగా నిర్మాణం చేసిన ఆలయంలో పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన ధాతలను స్థానిక శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండలానికి యూరియా కొరత తీర్చండి...



**-సిద్దిపేట కలెక్టర్ హైమావతి కి వినతి పత్రం అందజేసిన...**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు...**

**కోహెడ, ఆగష్టు20,మన వార్త రిపోర్టర్ (రాజేందర్)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలానికి సరిపడే యూరియా ఇచ్చి రైతులకు యూరియా కష్టాలు తీర్చాలని కోహెడ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్ర రవీందర్, కాన్సిటెన్సీ యూత్ అధ్యక్షులు శివారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేపూరి శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ కొంపెల్లి శశిధర్, గూడ స్వామి,శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో అగ్రగామిగా లయన్స్ క్లబ్




**కల్వకుర్తి.ఆగస్టు 20.మనవార్త ప్రతినిధి.**

సమాజంలో సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు కితాబు ఇచ్చారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతోమందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుబచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తున్నారు. సేవలకు ప్రత్యేకం లైన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్ధకత లభిస్తుందన్నారు. జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలా రాజేందర్,అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరు సత్యం, జూలూరు ప్రకాష్, పాలకూర రవి గౌడ్, గణేష్ దార మౌని, శివ్వా జగదీశ్వర్ ,గోవిందు చంద్రయ్య, బాదం రాఘవేందర్,గుగ్గిలాషంకర్, జూలూరు సాయిబాబు, నారాయణ రాజు తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# లారీ యూనియన్ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నా మాజీ కార్యవర్గం



**వరంగల్ ఆగస్టు20(మనవార్త ప్రతినిధి):**గొర్రె కుంట శివారు లోని ఓరుగల్లు లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశం లో యూనియన్ కార్మిక సభ్యులను మాట్లాడుతూ గతం లో అధ్యక్షులు అయినటువంటి ఎండీ. ఫిరోజ్, అజ్మీత్ వారు యూనియన్ సభ్యుల వద్దనుండి 32 లక్షలు వాసులు చేసి ఓరుగల్లు లారీ అసోసియేషన్ కార్మికులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం గతంలో ఫిరోజ్, అజ్మత్ యూనియన్ అధ్యక్షునిగా ఉంటూ సుమారు 32 లక్షల లారీ యూనియన్ కార్మికుల చిట్టి డబ్బులు వాడుకున్నారు.కార్మికుల చిట్టి డబ్బులు లెక్కలు అడిగినందుకు రాజకీయ అండదండలతో ఫిరోజ్, అజ్మత్, సర్వర్ పాషా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేరు చెప్పుకుంటూ కార్మికులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. ఓరుగల్లు లారీ యూనియన్ ప్రస్తుత నాయకుల పై పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు సైతం కార్మికులకు అండగా ఉండకుండా ఫిరోజ్, అజ్మత్ లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ.ప్రశ్న ఒరుగల్లు లారీ యూనియన్ కమిటీ పిర్యాదు చేసిన పోలీసులు తీసుకోవడం లేదని ఆవేద.లారీ కార్మికులకు రాజకీయ రంగు పులిమి కార్మికుల పుట్ట కొడుతున్నాడు.యూరియా లారీలను లోడింగ్ చేయనివ్వకుండా గోధుమల వద్ద అజ్మత్,ఫిరోజ్,సర్వర్ భాష, లక్ష్మణ్,పీటర్,యూసుఫ్ అడ్డుకుంటున్నారు.వీరి వల్ల 150 మంది లారీ ఓనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతూ భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇదే విషయంపై స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇరువర్గాలను పిలిచి మాట్లాడారు.వాడుకున్న కార్మికుల డబ్బులను లెక్క అప్పజెప్పాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపిన ఎమ్మెల్యే మాటలను పట్టించుకోని ఫిరోజ్, అజ్మత్.గొర్రె కుంట శివారులో లారీ యూనియన్ పార్కింగ్ స్థలాన్ని ప్రస్తుత కమిటీ లీజుకు అగ్రిమెంట్ చేసుకున్నా, ఫెరోజ్ అజ్మత్ వీళ్లిద్దరూ రానివ్వకుండా అడ్డుకుంటున్నారు.లారీ కార్మికుల స్థలంలో పరకాల ఎమ్మెల్యే రివిరి ప్రకాష్ రెడ్డి ఫ్లెక్సీలు పెట్టుకుంటూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.దయచేసి 150 మంది లారీ కార్మికులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ చూసుకొని కార్మికులకు అండగా నిలవాలని లారీ కార్మికుల ఆవేదన వ్యక్తం.ఈ కార్యక్రమంలో ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి షకిల్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్,ఇజిగిరి శంకర్,లారీ అసోసియేషన్ కార్మికులు.తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాత...

మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుల ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2025 డిసెంబర్ నుంచి 2027 నవంబర్ వరకు రెండేళ్ల కోసం లైసెన్స్‌ల జారీ చేయనున్నట్లు పేర్కొంది. మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు కల్పించింది. గౌడ్స్‌కు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని పేర్కొంది. ఆరు స్లాబుల ద్వారా లైసెన్స్‌ల జారీ చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో ఎక్సైజ్‌శాఖ వెల్లడించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి స్లాబులుంటాయని చెప్పింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లెసెన్స్ గడువు ఈ ఏడాది నవంబర్‌తో ముగియనున్నది. డిసెంబర్ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటుకు కొత్త లైసెన్స్‌దారులను లాటరీ ద్వారా ఎక్సైజ్‌శాఖ ఎంపిక చేయనున్నది. రాష్ట్రంలో 2600కుపైగా మద్యం దుకాణాలున్నాయి. అయితే, గతంలో దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గత నోటిఫికేషన్ సమయంలో తిరిగి ఇవ్వని దరఖాస్తు ఫీజు కింద ప్రభుత్వానికి రూ.1350కోట్లు.. దరఖాస్తుల లైసెన్స్ ఫీజు కింద రూ.3500కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. ఈ సారి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని సర్కారు భావిస్తున్నది.

# యూరియా ఇవ్వకపోతే తీవ్ర ఉద్యమమే..



**– తేల్చి చెప్పిన హరీష్ రావు...**

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు.రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీలకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు.రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు డిల్లీ వెల్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

# సొసైటీ ద్వారా యూరియా ఎరువులను అందించండి...




**నార్సింగి ఆగష్టు 20 (మన వార్తా ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరియా కొరతతో సతమతం అవుతుండగా ప్రభుత్వం కొరత లేకుండా సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుంది. రైతు పరపతి సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాల ద్వారా యూరియా సరఫరా చేస్తూ రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తుంది. సొసైటీ లలో మెంబర్లుగా ఉన్న రైతులకు వడ్ల కొనుగోలు, యూరియా అమ్మకాల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుంది. దానితో పాటు రైతులకు సొసైటీ లో యూరియా సంచి 15 నుంచి 20 రూ వరకు తక్కువ ధరకే లభిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని రైతు సొసైటీలు యూరియా సరఫరా చేస్తుండగా 1300 సభ్యులు ఉన్న నార్సింగి లోని పీఏసీఎస్ మాత్రం గత రెండు సంవత్సరాల నుంచి వడ్ల కొనుగోలు మాత్రమే చేస్తూ యూరియా అమ్మకాలు జరపడం లేదు. యూరియా అమ్మకాల ద్వారా సొసైటీ రైతులకు అందే లాభం తో పాటు తక్కువ ధరకు అందాల్సిన యూరియా కూడా అందకుండా పోతుంది. ప్రభుత్వం యూరియా ఎరువులను సొసైటీల ద్వారా విక్రయిస్తే రైతులకు కొంతైనా మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో సొసైటీలకు ఎక్కువ మొత్తంలో యూరియాను ఎగుమతి చేస్తున్నారు. కానీ, నార్సింగి సొసైటీలో మాత్రం ఇప్పటి వరకు రైతుకు కనీసం ఒక యూరియా బస్తా కూడా అందివ్వలేదు. గత రెండు సంవత్సరాల నుంచి ఇదే తంతు కొనసాగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రైవేట్ వ్యక్తుల లాగా లాభాల కోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే కమిషన్ ఎక్కువగా వస్తుందని కొనుగోలు కేంద్రాలపై చూపిస్తున్న ప్రేమ, రైతులకు అవసరమయ్యే యూరియా పై మాత్రం చూపించడం లేదు. జిల్లాలో అన్ని సొసైటీ లలో అందిస్తున్నా, మండల కేంద్రంలో ఉన్న సొసైటీ ద్వారా మాత్రం రైతులకు యూరియా అందని పరిస్థితి నెలకొంది. 1300 మంది సభ్యత్వం ఉన్న ఈ సొసైటీలో గత రెండు సంవత్సరాల నుంచి కనీసం రైతుకు ఒక్క యూరియా బస్తా కూడా అందివ్వలేదు. ప్రైవేటు దుకాణాలలో అధిక ధరలకు (సొసైటీ కంటే) ఎరువులు కొంటూ రైతులకు నష్టం జరుగుతున్నా సంభందిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. సంభందిత అధికారులు ఇకనైనా స్పందించి సొసైటీ ద్వారా యూరియా విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను రైతులు కోరుతున్నారు.

# రెండవ ప్రమాదక హెచ్చరిక జారీ చేశాం




**–అధికారులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...**
**–జిల్లా కలెక్టర దివాకర టి.ఎస్...**

**ములుగు ఆగస్టు 20 మనవార్త** ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉండడంతో జిల్లాలోని రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం ఉదయం 11 గంటలకు గోదావరి వరద ఏటూరు నాగారం మండలం రామన్నగూడెంలో 15.83 మీటర్స్ చేరడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడం జరిగిందని, ఏలాంటి ముప్పు ఏర్పడిన తక్షణమే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఐదు కుటుంబాల వారిని, వాజేడు మండలంలో 15 కుటుంబాల వారిని, కన్నాయి గూడెం మండలంలో 33 కుటుంబాల వారిని, గోవిందరావుపేట మండలం లోని 2 కుటుంబాల వారిని , ఏటూరునాగారం మండలంలో 50 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.జిల్లాలో 8 పునరావాస కేంద్రాలలో 75 కుటుంబాలకు చెందిన 216 మందిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఇప్పటికే ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వారితోపాటు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని తెలిపారు.వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదన్నారు.పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచాలని తెలిపారు.అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు.గోదావరి పరిసర ప్రాంతాలలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7109 కు కాల్ చేయవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని పరిశీలించిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ ఆగస్టు 20 :** (మన వార్త ప్రతినిధి) శ్రీరంగాపూర్ మండల కేంద్రం పరిధిలోని జానంపేట గ్రామంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు.అలాగే గ్రామ రైతుల పిలుపువేరకు జానంపేట బునాదిపురం గ్రామాల మధ్యలో ఉన్న వాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు.ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులను పునఃప్రారంబిస్తానని రైతులకు చిన్నారెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.ఈ బ్రిడ్జి ద్వారా చుట్టూ గ్రామాల ప్రజలకు నేషనల్ హైవే దగ్గరవుతుందని,అలాగే పంట పొలాలకు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని,ఎట్టి పరిస్థితుల్లో బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులో తెస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు,ఈశ్వరయ్య నాయుడు,మహేశ్వర్ రెడ్డి,కృపాకర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్




**కల్వకుర్తి ఆగస్టు 20 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి.ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్. మాజీ కౌన్సిలర్లు చిన్న రాంరెడ్డి. ఎజాస్. ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ నాయకులు వర్కాల భాస్కర్ రెడ్డి.ముత్యాలు.పాండురంగారెడ్డి ఆంజనేయులు మాజీ సర్పంచ్ బాలరాజు. జమ్ముల శ్రీకాంత్. సంతు యాదవ్. నాని యాదవ్.రేష్మ బేగం.రెహానా బేగం.దున్న సురేష్. సుభాని. నవీన్. తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం..




**జమ్మికుంట, ఆగష్టు 20( మన వార్త ప్రతినిధి):** భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతి ఉత్సవాలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక గాంధీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ కే దక్కిందన్నారు. దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి, శాస్త్ర సాంకేతిక రంగాలలో అనేక సంస్కరణలు చేసి దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రజల కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహ నేత రాజీవ్ గాంధీ అని చెప్పారు.రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,దేశిని కోటి,పొనగంటి మల్లయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,ఎలగందుల స్వరూప శ్రీహరి,శ్రీపతి నరేష్,దిడ్డి రాము,మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు,సూర్య ,కాంగ్రెస్ నాయకులు పార్లపల్లి నాగరాజ్ ముద్దమల్ల రవి,పంజాల అనిల్, ఎండి సలీం పాషా, పిడుగు భాగ్యలక్ష్మి ,కుదాడి తిరుపతి, మర్రి రామ్ రెడ్డి అశోక్ భాస్కర్,ప్రవీణ్ ,తిరుపతి, శ్రీనివాస్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి ఎడిటింగ్ చేయడం ఏమిటో..!




హఠాత్తుగా ఊడిపడ్డట్టు కేవలం కొన్ని గంటల ముందు స్ట్రీమింగ్ అనౌన్స్ మెంట్ ఇచ్చి ఓటిటి రిలీజైన హరిహర వీరమల్లుని డిజిటల్ వెర్షన్ లో చూసిన ఫ్యాన్స్ షాక్ తిన్నారు. కారణమేంటంటే మూడోసారి ఎడిటింగ్ చేసిన ప్రింట్ ని అందుబాటులోకి తేవడం. రిలీజైన రోజు క్లైమాక్స్ లో పవన్ కళ్యాణ్, బాబీ డియోల్ పరస్పరం ఆకాశంలో తలపడుతున్నట్టు ఉన్న షాట్ తో పార్ట్ 2 అని వేసిన సంగతి తెలిసిందే. అయితే దాని మీద ట్రోలింగ్ జరగడంతో ఆ సీన్ కుదించి విలన్ తో ఆంధీ వస్తున్నాడు అనిపించి టైటిల్ కార్డు మార్పు చేశారు. దీని వల్ల డ్యామేజ్ తగ్గలేదు అలాని కలెక్షన్లు పెరగకపోవడం వేరే విషయం. ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ లో వేసిన ప్రింట్ లో అసుర హననం పాట చివర్లో సడన్ గా హరిహర వీరమల్లు పార్ట్ 2 యుద్ధభూమి అని వేయడం చూసి అభిమానులు ఇదేందయ్యా అనుకుంటున్నారు. అసలు ఈ మార్పు మళ్ళీ ఎవరు కోరుకున్నారో అర్థం కాక తల గోక్కుంటున్నారు. నిజానికి ఇప్పుడీ సినిమా మరింత అసంపూర్ణంగా అనిపిస్తోంది. దర్శకుడు జ్యోతికృష్ణ ఇలా నిర్ణయించారా లేక ప్రైమ్ సూచనల మేరకు మార్పు చేశారా అనేది అర్థం కావడం లేదు. పవన్ కళ్యాణ్ కెరీర్ లో ఓటిటిలో ఇలా ఛేంజ్ చేసిన మూవీగా దీనికి మరో రికార్డు ఇవ్వొచ్చు. ఒకరకంగా చెప్పాలంటే యాంటీ ఫ్యాన్స్ ట్రోల్ చేయడానికి మళ్ళీ ఛాన్స్ ఇచ్చినట్టే. పార్ట్ 2 ఉంటుందో లేదో దేవుడికి ఎరుక కానీ ముందైతే ఒరిజినల్ వెర్షన్ అలాగే ఉంచినా సరిపోయేదని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. విఎఫ్ఎక్స్ విమర్శలు తెచ్చుకున్న సీన్లను తగ్గించడంతో బాబీ డియోల్ డైలాగులు కొన్ని లేపేశారు. ఇలాంటివి ట్రిమ్ చేయడం వరకు ఓకే కానీ కీలకమైన క్లైమాక్స్ మీద ఇన్నిసార్లు కత్తెర వాడటం విచిత్రం.

# రష్మిక మందన్న చేసింది పెద్ద రిస్కే



టాలీవుడ్ లోనే కాదు బాలీవుడ్ లోనూ మంచి డిమాండ్ లో ఉన్న హీరోయిన్ రష్మిక మందన్న. దీపావళికి 'తమ'తో ప్రేక్షకులను పలకరించనుంది. ఇదో హారర్ కామెడీ. ఇవాళ టీజర్ రిలీజ్ చేశారు. స్త్రీ, స్త్రీ 2, ముంజ్యా లాంటి బ్లాక్ బస్టర్స్ నిర్మించిన మాడక్ ఫిలిమ్స్ దీన్ని పెద్ద బడ్జెట్ తో నిర్మించింది. ముంబై టాక్ ప్రకారం ఇది డ్రాకులా బ్యాక్ డ్రాప్ లో రూపొందిన మూవీ. హీరోయిన్ పాత్రకు ఈ షేడ్ చాలా కీలకంగా ఉంటుందట. నవాజుద్దీన్ సిద్దిక్ పాత్ర ఊహించనంత వయొలెంట్ గా ఉంటుందట. ఆయుష్మాన్ ఖురానాతో రష్మిక నడిపించే ప్రేమకథే ఇందులో కీలకం కానుంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ బోలెడు ఉంటాయట.ఒకవేళ బాలీవుడ్ రిపోర్ట్స్ కనక నిజమయ్యే పక్షంలో రష్మిక డ్రాకులాగా కనిపించనుంది. అయితే దీనికి సహేతుకమైన లాజిక్స్, మేజిక్స్ చేసే ఉంటారు కాబట్టి ఫ్యాన్స్ టెన్షన్ పడాల్సిన పని లేదు. దీపావళికి విడుదల కాబోతున్న ఈ హారర్ డ్రామాలో కామెడీ మోతాదు తక్కువగానే ఉంటుందని సమాచారం. తమని ప్రధానంగా రష్మిక ఇమేజ్ మీద మార్కెట్ చేయబోతున్నారు. చావా నిర్మించిన మడాక్ సంస్థే ఇప్పుడీ తమకు ప్రొడ్యూసర్ కావడం వల్ల రెమ్యునరేషన్ పరంగా పెద్ద మొత్తమే అందిందని వినికిడి. హారర్ యునివర్స్ ని కలుపుతూ రెండేళ్ల తర్వాత అన్ని పాత్రలను ఒకేతాటిపైకి తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. దీని సంగతలా ఉంచితే రష్మిక నుంచి నెక్స్ట్ రిలీజ్ కావాల్సిన మూవీ ది గర్ల్ ఫ్రెండ్. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ లవ్ థ్రిల్లర్ పోస్ట్ ప్రొడక్షన్ దగ్గర విపరీతమైన ఆలస్యానికి గురవుతోంది. గీత ఆర్ట్స్ లాంటి అగ్ర నిర్మాణ సంస్థ ప్రొడక్షన్ పార్ట్ నర్ గా ఉన్నప్పటికీ లేట్ కు గల కారణాలు బయటికి తెలియనివ్వడం లేదు. ఈ ఏడాది ఇప్పటిదాకా వచ్చిన మూడు సినిమాల్లో సల్మాన్ ఖాన్ తో చేసిన సికందర్ డిజాస్టర్ కాగా, చావా బ్లాక్ బస్టర్, కుబేర సూపర్ హిట్ అయ్యాయి. అల్లు అర్జున్ అట్లీ కాంబోలో తెరకెక్కబోయే ప్యాన్ వరల్డ్ మూవీలో తను కూడా ఉందనే టాక్ ఉంది కానీ ఇంకా అఫీషియల్ గా కన్ఫర్మ్ కాలేదు.

# నాగ్‌ను చూసి వాళ్లు ఊగిపోతున్నారు




టాలీవుడ్లో నిన్నటి తరం హీరోల్లో మోస్ట్ హ్యాండ్సమ్ ఎవరు అంటే అక్కినేని నాగార్జున పేరే చెప్పేవాళ్లు. నాగ్‌కు భారీగా లేడీ ఫ్యాన్స్ ఉండడానికి ఆయన గ్లామరే కారణం. 'మన్మథుడు' సహా ఎన్నో చిత్రాల్లో తన గ్లామర్‌తో ఆయన అభిమానులను కట్టిపడేశాడు. ఐతే గత కొన్నేళ్లలో యంగ్ హీరోల జోరు ముందు ఆయన కొంచెం వెనుకబడ్డారు. తెలుగులో కెరీర్ ఏమంత గొప్పగా లేదు. ఐతే ఈ ఏడాది ఆయన 'కుబేర' చిత్రంలో ప్రత్యేక పాత్రతో ఆకట్టుకుని.. తాజాగా 'కూలీ' చిత్రంలో విలన్ పాత్ర పోషించి ఆశ్చర్యపరిచారు. ఐతే రిలీజ్ ముంగిట నాగ్ చేసిన సైమన్ పాత్ర గురించి టీం అంతా తెగ ఊదరగొట్టింది కానీ.. సినిమా చూసిన వాళ్లంతా ఆ క్యారెక్టర్ విషయంలో పెదవి విరిచారు. ఆ పాత్రలో బిల్డప్ తప్ప కంటెంట్ లేకపోయింది. నాగ్ ఈ పాత్ర విషయంలో అంతగా ఎందుకు ఎగ్జైట్ అయ్యాడో అనే సందేహాలు కలిగాయి. ఐతే తెలుగులో నాగ్ ఫ్యాన్స్ సహా అందరూ సైమన్ పాత్ర విషయంలో అసంతృప్తి వ్యక్తం చేయగా.. తమిళ జనాల ఫీలింగ్ మాత్రం వేరేలా ఉంది. క్యారెక్టర్లో బలం లేకపోయినా.. నాగ్ లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌కు అక్కడి వాళ్లు ముగ్ధులైపోతున్నారు.సోషల్ మీడియాలో నాగార్జునకు అక్కడి వాళ్లు మామూలు ఎలివేషన్ ఇవ్వట్లేదు. 65 ఏళ్ల వయసులో ఈ స్వాగ్ ఏంటి అంటూ నాగ్ మీద ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంత స్టైలిష్ విలన్ని తాము ఇంతవరకు చూడలేదంటున్నారు. ముఖ్యంగా టీనేజీ అమ్మాయిలు నాగ్ గ్లామర్‌కు ఫిదా అయిపోయి.. రీల్స్, షార్ట్స్‌లో ఆయన మీద తమ ప్రేమను చూపిస్తున్నారు. తమిళనాట ఒక థియేటర్లో 'కూలీ' ఇంటర్వెల్లో 'రక్షకుడు' సినిమా నుంచి 'సోనియా సోనియా' పాటను ప్లే చేస్తే ఆడియన్స్ దానికి స్టెప్పులు వేశారు. ఇది నాగ్ క్రేజ్‌కు నిదర్శనం. నాగ్ గ్లామర్ గురించి మనవాళ్లకు తెలియంది కాదు కాబట్టి.. సైమన్ పాత్రలో ఆయన్ని చూసి మన వాళ్లు ఎగ్జైట్ కాలేదు కానీ, తమిళులను మాత్రం ఆయన బాగానే ఆశ్చర్యపరిచినట్లున్నారు.

# క్రేజీ కింగ్స్ సినిమా ప్రారంభం



రోహిత్ వర్మ కథానాయకుడిగా రియా సుమన్ నాయికగా నటిస్తోన్న నూతన చిత్రం మంగళవారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. క్రేజీ కింగ్స్ స్టూడియోస్ ఎల్.ఎల్.పి. బ్యానర్ లో నజీర్ జమాల్ నిర్మిస్తుండగా, గోవిందరెడ్డి చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. హీరో హీరోయిన్లపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి విజయ్ కనకమేడల క్లాప్ కొట్టగా, సీనియర్ దర్శకుడు రామ్ ప్రసాద్ కెమెరా స్విచాన్ చేశారు. మరో దర్శకుడు మల్లిఖార్జున గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కనకాల, ప్రగతి, వర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిత్రం గురించి నిర్మాత నజీర్ జమాల్ మాట్లాడుతూ "తెలుగులో నాకిది మొదటి సినిమా. కథ విన్న తర్వాత బాగా నచ్చి సినిమా చేయడానికి ముందుకు వచ్చాను. ఇందులో పాటలు అద్భుతంగా వుంటాయి"అని అన్నారు. కథానాయకుడు రోహిత్ వర్మ మాట్లాడుతూ "ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా వుంది. అందరూ మెచ్చే సినిమా ఇదవుతుందని నమ్మకం ఉంది"అని పేర్కొన్నారు. దర్శకుడు గోవిందరెడ్డి చంద్ర మాట్లాడుతూ ఇది పక్కా కమర్షియల్ సినిమా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ రియా సుమన్, నిఖిల్ దేవేదుల, అక్షర పాల్గొన్నారు.

# వన్డే ప్రపంచకప్‌కు..షఫాలీకి నో ఛాన్స్...







మహిళల వన్డే వరల్డ్‌కప్ కోసం టీమిండియాను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక దేశాలు ఈ మెగా టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు వరల్డ్‌కప్ జరుగనుంది. ఈ టోర్నీలో భారత్‌తో పాటు మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. లీగ్ దశలో ప్రతి జట్టు ప్రత్యర్థితో ఓ మ్యాచ్‌లో తలపడుతుంది. లీగ్ దశలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచే జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకుంటాయి. కాగా, చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ జట్ల అక్టోబర్ 5న పోరు కొలంబో వేదికగా పోరు జరుగనుంది. కాగా టోర్నమెంట్ కోసం 15 మందితో కూడిన టీమ్‌ను సెలెక్టర్లు మంగళవారం ఎంపిక చేశారు. స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మకు జట్టులో చోటు దక్కలేదు. కొంతకాలంగా గాయంతో బాధపడుతున్న స్టార్ క్రికెటర్ రేణుకా ఠాకూర్ జట్టులో చోటు సంపాదించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుంది. స్మృతి మంధానను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. జెమీమా రోడ్రిగ్స్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్ తదితరులు జట్టులో చోటు సంపాదించారు. కానీ అనూహ్యంగా వరల్డ్‌కప్ టీమ్‌లో షఫాలీకి చోటు దక్కలేదు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన షఫాలీకి సెలెక్టర్లు షాక్ ఇచ్చారు. ఆమెను మెగా టోర్నీలో పాల్గొనే జట్టులో చోటు లభించక పోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్నేహ్ రాణా, అరుంధతి రెడ్డి, దీప్తి శర్మ, రిచా ఘోష్, ప్రతికా రావల్, హర్లిన్ డియోల్, యస్తికా భాటియా, అమన్‌జోత్ కౌర్ తదితరులు జట్టులో స్థానం దక్కించుకున్నారు. స్టాండ్ బైలుగా ప్రియా మిశ్రా, ఉమా ఛెత్రి, మన్ను మణి, సయాలి సత్ఘారె, తేజల్ హసబ్‌నిస్, ప్రేమ రావల్ ఎంపిక కయ్యారు. కాగా, వరల్డ్‌కప్‌లో టీమిండియా తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఆడనుంది. మరోవైపు ప్రపంచకప్‌నకు ముందు టీమిండియా ఆస్ట్రేలియా మహిళా టీమ్‌తో మూడు వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్ సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు జరగనుంది. తొలి రెండు వన్డేలు చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్‌లో, చివరి వన్డే ఢిల్లీలో జరుగుతాయి.

# హిట్‌మ్యాన్ నాయకత్వంపై

## మాజీ క్రికెటర్ రాయుడు ప్రశంసలు



హిట్ మ్యాన్ రోహిత్ శర్మ టెస్టులు, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు టీమిండియా కెప్టెన్ గా రోహిత్ శర్మనే కొనసాగించాలని సూచించాడు. వన్డేల్లో రోహిత్ నాయకత్వంలో భారత జట్టు అద్భుతంగా రాణిస్తోందని, అతడికి మరో ప్రపంచకప్ గెలిపించే సత్తా ఉందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశాడు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన అంబటి రాయుడు, రోహిత్ కెప్టెన్సీపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించాడు. "2027 ప్రపంచకప్ వరకు భారత జట్టుకు రోహితే సారథ్యం వహించాలి. వన్డే ఫార్మాట్‌లో అతడి స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాడు ప్రస్తుతానికి లేడు. అందుకే రోహిత్ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుని జట్టును ముందుకు నడిపించాలి" అని రాయుడు పేర్కొన్నాడు. రోహిత్ సారథ్యంలోనే ఇటీవలే భారత జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకున్న విషయాన్ని రాయుడు గుర్తుచేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ 76 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించాడని ప్రశంసించాడు. రోహిత్ నాయకత్వం, బ్యాటింగ్ సామర్థ్యం భారత జట్టుకు ఎంతో కీలకమని అన్నాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డులను సొంతం చేసుకున్నాడు. ఇప్పటివరకు 273 వన్డేలు ఆడి 32 సెంచరీలతో 11,168 పరుగులు సాధించాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు...



**చేగుంట ఆగష్టు 20 (మన వార్త ప్రతినిధి)**
మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఐటీ రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దక్కిందని తన హయాంలోనే టెక్నాలజీకి పెద్ద పీట వేశారని టెలికమ్యూనికేషన్ రక్షణ విమానయాన వంటి వాటిని ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు, విద్య అవకాశాలు సమానత్వం కోసం నేషనల్ పాలసీ తీసుకొచ్చారని ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన మహానేత మాజీ ప్రధాని అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ పరమేష్,, శ్రీనివాసరెడ్డి, భాగ్యరాజ్, విష్ణువర్ధన్, రెడ్డి, జూకంటి రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం..



**-జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా అతహరి...**
**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):**
వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిని డాక్టర్ సాజిదా అతహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిల్లల వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి, వాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకొన్నారు. వాక్సిన్ మరియు కోల్డ్ చైన్ ను పరిశీలించారు. పిల్లల వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని పాలిచ్చే తల్లులకు తగిన సూచనలను ఇచ్చారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించి చెప్పారు.వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వ్యాధుల గురించి వివరిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వాక్సిన్ రూమ్ కోల్డ్ చైన్ సిస్టమును పరిశీలించారు. రికార్డ్స్ మరియు రిజిస్టర్లును పరిశీలించి వైద్య సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అదించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, ఏ ఎన్ ఎం రమ, ఆశా కార్యకర్తలు సుమలత, రమ, లక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## కవ్వంపల్లి రాజేశం పార్థీవదేహానికి నివాళి..




**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):**
మానకొండూరు శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా కరీంనగర్ జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లోని వారి నివాసంలో బుధవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కవ్వంపల్లి రాజేశం పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, శాయంపేట సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పనులు చేయాలనీ వినతిపత్రం అందజేత



**వాజేడు ఆగస్టు 20 మనవార్త**
ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామపంచాయతీ పరిధిలో పరిశుధ్య పనులు చేయాలని పంచాయతీ సెక్రటరీ నరేష్ కు బుధవారం రోజున గ్రామపంచాయతీ యువకులు వినతి పత్రం అందజేశారు.అన్ని వీధుల్లో చీకట్లు చిమ్ము కున్నయని,గుంతలతో వీధుల్లో ఎక్కడ కింద పడతామోనని,వీధిలో ఉన్న కుక్కల బెడదతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నామనీ,వీధుల్లో ఉన్న పిచ్చి చెట్లు మురికి గుంటల్లో నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు రావడానికి అవకాశం ఉన్నదని అన్నారు. వర్షాకాలంలో అన్ని వీధుల్లో ఎక్కడ చెత్త అక్కడే ఉండడంవల్ల దుర్వాసన వెదజల్లుతూ అనారోగ్య బారిన పడడానికి అవకాశాలు ఉన్నందున,తక్షణమే అన్ని వీధుల్లో మురికిగుంటలనీ తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని చెత్త ట్రాక్టర్ తో వెంటనే చెత్తని తొలగించి అన్ని వీధుల్లో వీధి దీపాలు పెట్టించి , వీధిలో రోడ్డుకి ఇరువైపులో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని,ప్రజల ఇబ్బందులను తొలగించాలని ధర్మవరం గ్రామ యువకులు గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్ కు వినతి పత్రం అందించారు.అదేవిధంగా గ్రామంలో అధిక సంఖ్యలో యువకులు ఉన్నందున వారికి వాలీబాల్ క్రికెట్, టెన్నిస్ ఆడడానికి ఆటస్థలం కేటాయించాలని ప్రత్యేకంగా విన్నవించడం జరిగింది.కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామాల్లో ఇంతవరకు ఒక కరెంట్ బలుపు కూడా పెట్టిన దాఖలాలు లేవని తక్షణమే ఇకనైనా సమస్యలు పరిష్కరించాలని గ్రామంలోని యువకులు వచ్చి పంచాయతీ సెక్రటరీ కి సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు డి వై ఎఫ్ ఐ మండల కమిటీ సభ్యులు గౌరారపు చంద్రశేఖర్,బొల్లె ఉదయ్,బోగట మహేష్,అల్లి రఘుబాబు,యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులకు సూచనలు అందించాలని ప్రత్యేకంగా తెలియజేస్తూ వినతి పత్రం అందించారు.

## విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ కనెక్షన్ తీగలను తక్షణమే తొలగించాలి



**-విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్...**
**బూర్గంపాడు /మనవార్త:**
బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ స్తంభాల కు స్థానిక కేబుల్ ఆపరేటర్లు సెటప్ బాక్స్ లు తీగలు తక్షణమే తొలగించాలని విద్యుత్ శాఖ డి ఈ జీవన్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ స్తంభాలకు విద్యుత్ వైర్లకు దగ్గరగా సెటప్ బాక్స్ లు తీగలు తగిలించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని మూడు రోజుల వ్యవధులలో తొలగించాలని లేనియెడల శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని విద్యుత్తును వినియోగించుకోవాలని సూచించారు. లేనియెడల ఆయా మండపాల కమిటీ సభ్యులు బాధ్యులు అవుతారని తెలియజేశారు. వినాయక నిమజ్జనం ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ తీగల వలన ప్రమాదం ఉంటే తమ దృష్టికి తేవాలని పేర్కొన్నారు.

## స్వర్ణగిరి పద్మావతి దేవికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం...



**-108 బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన...**
**-మాడవీధులలో శ్రీనివాసునికి తిరువీది ఉత్సవ సేవ...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన అనంతరం నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీవారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. ఉదయం 10:30 లకు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధానా అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవను ఆలయ అర్చక స్వాములు నిర్వహిరినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు...



**పెబ్బేరు. ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి)**
పేదల పెన్నిధి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు బుదవారం పెబ్బేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ ప్రమోదీని రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు.దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని వారు తెలిపారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,వెంకట రమణ,గంధం రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు,రామన్ గౌడ్,శ్రీహరి రాజు,శివ సాయి, గంధం రంజిత్ కుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ కుమార్,సర్వేశ్,కావలి బాలస్వామి,మాజీ డైరెక్టర్ రాములు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలో చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్




**మొయినాబాద్ :ఆగష్టు 20(మన వార్త ప్రతినిధి )**
రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ చౌరస్తా లోని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పామేనా భీమ్ భరత్ ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మండల అధ్యక్షుడు మానయ్య ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కే భాస్కర్,కేబుల్ రాజు, సార్ధనగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి , గన్నేపగా నర్సింగ్ రావు, మహేందర్ ముదిరాజ్, గుర్రాల భాస్కర్, ఆలూరి రాములు, నిరంజన్ రెడ్డి,పామేనా హరి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెలలో తక్షణమే బ్రిడ్జి పూర్తి చేయాలి..



**- త్వరగా పనులు చేయకపోతే ధర్నా ఆందోళన చేపడుతాం...**
**- ప్రజల ప్రాణాలంటే పట్టింపు లేదా...**
**- ప్రభుత్వాలు మారుతున్నాయి...**
**-ఎమ్మెల్యేలు మారుతున్నారు....**
**దేవరకద్ర,ఆగస్టు20(మన వార్త ప్రతినిధి)**
తక్షణమే పనులు మొదలుపెట్టి ఒక నెల రోజుల్లో బ్రిడ్జి పనులు త్వర త్వరగా పనులు పూర్తి చేయకపోతే మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,ఆందోళనలు, నిరాహార దీక్షలు చేపడతామని బిజెపి మండల అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రం సమీపంలో ఊక చెట్టు వాగు దగ్గర అసంపూర్తి బ్రిడ్జి నిర్మాణం దగ్గరికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున మండల అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి,ముఖ్య నాయకులతో కలిసి అక్కడికి వెళ్లి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాత వంతెన శిథిలావస్థలో ఉందని కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి,ఊక చెట్టు వాగు వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు.10 ఏళ్లుగా పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు.ఈ పనులు పూర్తికాక పోవడంతో నిత్యం వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి.. ఎమ్మెల్యేలు మారుతున్నారు.. తప్ప వంతెన పనులు మాత్రం పూర్తికావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భారీ వర్షాలు పడినప్పుడల్లా ఇట్టి ఆత్మకూరు రహదారి రాకపోకలు బంధు కావడం ప్రయాణికులు,తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని ఆరోపించారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పార్లమెంటు డి.కె అరుణమ్మ ద్వారా సంబంధిత ఇంజనీర్లు కాంట్రాక్టర్ ద్వారా బ్రిడ్జి పని పూర్తి చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్,కౌన్సిల్ నెంబర్ బాబుగౌడ్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొండ వెంకటేశ్వర్లు శెట్టి దుప్పల్లి కృష్ణ,మాజీ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మండల నాయకులు అమర్నాథ్ శెట్టి,పల్లె కురుమన్న,నితిన్,హెూటల్ శ్రీను కురువ శ్రీను,భాస్కర్,శివ,రాము, నాగరాజు,డి.రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.